GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న, స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 333 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 27-07-2024 | పేజీలు : 3

సంక్షోభంలో వస్త్ర పరిశ్రమ..

- మరమగ్గాలను స్క్రాప్‌లో అమ్మేసుకుంటున్న ఆసాములు
- ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 270 కోట్లు

టీ మీడియా, జులై 26, రాజన్నసిరిసిల్ల :

దశాబ్దాల కిందటి పీడ రోజులు సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను మళ్లీ చుట్టుముట్టనున్నాయన్న ఆందోళన సిరిసిల్ల నేతన్నల్లో కనబడుతుంది.. బట్టను నేసి బతుకు సాగించే నేతన్నలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఒకనాడు రాష్ట్రంలోనే నేత పరిశ్రమకు కేంద్రంగా విలసిల్లిన సిరిసిల్ల.. చీరలు, టవళ్ళు, లుంగీలు,లాంటి ఎన్నోరకాలైనటువంటి వస్త్రాలను నేస్తూ ఇక్కడి వస్త్ర పరిశ్రమ చుట్టుపక్కల రాష్ట్రాలకు సైతం తమ ఉత్పత్తులను ఎగుమతులు చేస్తూ, వేలాది మందికి ఉపాధి కల్పించేది. సుమారు 30 వేలకు పైగా పవర్ లూమ్ లతో రాష్ట్రంలోనే అతిపెద్ద వస్త్ర ఉత్పత్తి కేంద్రంగా సిరిసిల్ల కొనసాగింది. కాలక్రమేన సొంతంగా మార్కెట్ ను చేసుకొనే ఉత్పత్తులను వదిలివేసి, జాబ్ వర్క్ పై పాలిస్టర్ మతక రకం తెల్ల బట్టను ఉత్పత్తి చేయడం ప్రారంభించడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కీర్తి మసకబారడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో 15 సంవత్సరాల క్రితం పవర్లూమ్ పరిశ్రమకు ఆర్డర్లు లేక తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. ఆనాడు వందల మంది నేత కార్మికులు ఉపాధి కరువై, బొంబాయి, భివండి వలస బాటల బాట పట్టడం దేశంలోనే చర్చనీయాంశమైంది.తరువాత స్థానిక ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించే బట్ట సిరిసిల్ల నేతన్న కు ఆర్డర్ ఇచ్చారు..తరువాత బతుకమ్మ చీరలు..స్కూల్ యూనిఫామ్స్ ఆర్డర్ ఇచ్చారు. కాస్తా పని పె రిగింది.. గత ఏడు సంవత్సరాలుగా కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడడంతో ప్రైవేట్ ఆర్డర్లు రావడం పూర్తిగా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో చేయడానికి పని లేక, నేతన్నల బతుకులు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. అదే విధంగా.. బతుకమ్మ చీరాల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి.. కొత్త ఆర్డర్స్ రావడం లేదు.. ఈ క్రమం లో మూడు నెలలుగా సరిగా పని లేక నేతన్నలు ఇబ్బంది పడుతున్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరలకు సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సుమారు 270 కోట్ల వరకు ఆగిపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్తంభించిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 50 కోట్ల మేర బకాయిలు చెల్లించినప్పటికీ వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుంచి బయటపడలేదు. ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో కొత్తగా ప్రైవేటు వ్యక్తుల ఆర్డర్లకు పనిచేద్దామన్నా, పెట్టుబడి లేక యజమానులు వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేశారు. దీంతో మూడు అంచెల వ్యవస్థ ఉన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో దిగువన ఉన్న ఆసాములు, కార్మికులు ఉపాధి లేక వీధిన పడుతున్నారు. గత మూడు నెలలుగా సిరిసిల్లలోని పవర్లూమ్ లు పూర్తిగా మూగపోవడంతో రెక్కాడితే గాని డొక్కాడని నేతన్నల కుటుంబాలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి.మూలిగే నక్క పై తాటి పండులా మారిన కరెంటు సబ్సిడీ నిలిపివేశారు. వస్త్ర

పరిశ్రమకు ఆర్డర్ల కొరత ఒకవైపు వేధిస్తుండగానే కరెంటు సబ్సిడీపై ప్రభుత్వ అధికారులు తీసుకున్న నిర్ణయం పరిశ్రమ కు మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెట్టాయి.అరకొరగా నడుస్తున్న పవర్లూమ్ పరిశ్రమ వ్యాపారానికి కరెంటు సబ్సిడీ నిలిపివేత పెను శాపంగా మారింది. పది హెచ్పీలకు మించి విద్యుత్ వినియోగంపై సబ్సిడీని ఎత్తివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వస్త్ర పరిశ్రమలో 10 హెచ్పి ల వరకు విద్యుత్ వినియోగంపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలన్న జీవో పాతదే అయినప్పటికీ గత ప్రభుత్వంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో అందరికీ విద్యుత్ సబ్సిడీ కొనసాగింది. 10 హెచ్పి ల

కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న పవర్లూమ్ పరిశ్రమలకు కూడా సబ్సిడీని నిలిపివేశారు. దీంతో యూనిట్కు నాలుగు రూపాయల నుండి 8 రూపాయలకు విద్యుత్ చార్జీలు పెరిగిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో వస్త్ర వ్యాపారం గిట్టుబాటు కాక పవర్లూమ్ పరిశ్రమను నడపడం లేదు. మరోవైపు అప్పులకు వడ్డీలు కట్టలేక చిన్నాచితక ఆసాములు తమ పవర్లూమ్ మగ్గాలను స్క్రాప్ కింద అమ్ముకుంటున్నారు.గతం లో 30,000గా ఉన్న పవర్లూమ్ మగ్గాలు నేడు 20,000 కంటే దిగువకు తగ్గిపోవడం పరిశ్రమలో ఉన్న తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. మగ్గాలు కూడా గత ఆరు, ఏడు నెలలుగా పని లేక మూతపడడంతో నేతన్నల బతుకులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి.ప్రభుత్వం కొంత మేరకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కు సంబంధించిన ఆర్డర్ ఇచ్చినప్పటికీ, అందులో సింహభాగం టెక్స్టైల్ పార్కులోని పరిశ్రమలకే అందింది. పాతతరం పవర్లూమ్ లపై ఉత్పత్తి అయ్యే బట్టకు ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో పవర్లూమ్ పరిశ్రమ బంద్ కొనసాగుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకుంటే తిరిగి సిరిసిల్లకు పూర్వ వైభవం వస్తుందని ఆశతో నేత కార్మికులు ఎదురు చూస్తున్నారు.

ఏడాది కాకమునుపే

60వేల ఉద్యోగాలు ఇచ్చాం

మా చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం

ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ లో సీఎం రేవంత్

టీ మీడియా,జులై 26,హైదరాబాద్ బ్యూరో :

అధికారంలోకి వచ్చి ఏడాది తిరక్కముందే దాదాపు 60 వేల ఉద్యోగాల నియామకాలు జరపడం ద్వారా యువత పట్ల తమచిత్తశుద్ధినిచాటుకుంటున్నామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తొలి 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలను అందించామని, ఆ తర్వాత డీఎస్సీ, గ్రూప్ 1, 2, 3, లాంటి వివిధ శాఖల్లో ఖాళీలైన మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేసి పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఎం గుర్తుచేశారు.చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ ద్వారా ఏటా నిర్దిష్టమైన గడువులోపు ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగ యువకుల్లో విశ్వాసం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ ఫైర్ సర్వీసెస్ %-% సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌ను ముఖ్యమంత్రి సమీక్షించి వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి, గతంలో 30 వేలు మంది నియామక పత్రాలు అందుకున్న వారిలో 483 ఫైర్‌మెన్‌లు, 155 డ్రైవర్ ఆపరేటర్స్‌కు కూడా ఉండటం, వారిప్పుడు కఠిన శిక్షణ కూడా పూర్తి చేసుకోవడంపట్ల ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. ఏ ప్రమాదాలు జరిగినా ప్రాణాలకు తెగించి సామాజిక బాధ్యతగా ఉద్యోగంలో చేరడానికి ముందు కొచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వం మిమ్మల్ని అభినందిస్తుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి, వారిచ్చే సూచనలు అమలు చేయడానికి, ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని నడిపించాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. సహేతుకమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఎవరూ నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శ్రీ పట్నం మహేందర్ రెడ్డి, శ్రీ ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ గౌడ్, హోంశాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గత అక్రమాలపై ఫోకస్..

వరుస శ్వేతపత్రాలతో విచారణకు ఏపీ సర్కార్

టీ మీడియా,జులై 26,అమరావతి:

గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి మాటున అవినీతి జరిగిందా? అక్రమాలు, దోపిడీలు.. అంతకుమించి అనేలా పెరిగిపోయాయా? ప్రభుత్వం మారాక దస్త్రాల దగ్ధం ఘటనలు ఎందుకు పెరుగుతున్నాయి? మ్యాటర్ ఏదైనా మర్మమేంటోనన్న చర్చ నడుస్తోంది. ఇటు చంద్రబాబు ప్రభుత్వం మాత్రం.. నిజాలు నిగ్గు తేల్చేందుకు విచారణకు ఆదేశిస్తోంది. ఏపీ గట్టుపై ఇప్పుడు ఎంక్వైరీల టైమ్ హీట్ పుట్టిస్తోంది.మద్యం అక్రమాలపై సీఐడీ విచారణ.. మదనపల్లి దస్త్రాల దగ్ధంపై దర్యాప్తు.. టీడీఆర్ బాండ్లపైనా ఏసీబీ ఎంక్వైరీ.. రఘురామ కుట్ర ఫిర్యాదుపై విచారణ వేగవంతం.. ఇలా ఏపీలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం సంచలన నిర్ణయాలతో ముందుకెళ్తోంది. ఎక్కడ అవినీతి జరిగిందని అనుమానం వచ్చినా.. ఎవరు ఆరోపణలు చేసినా.. ఆఖరికి కుట్ర కోణం జరిగిందని అనుమానం ఉన్నా విచారణకు ఆదేశిస్తోంది. తప్పు చేసిన వారిని వదిలేదేలే అని హెచ్చరిస్తోంది.ప్రభుత్వం మారింది.. మంత్రులంతా రివ్యూలతో ఆఫీస్‌లకే పరిమితమయ్యారు. ఆ సమయంలో కృష్ణాజిల్లా యనమలకుదురు కట్టపై ప్రభుత్వ రికార్డులు తగలబెట్టిన ఘటన సంచలనం రేపింది. స్థానికులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కొంతమందిని పోలీసులకు అప్పగించారు. పీసీబీ, మైనింగ్ ఫైళ్లు కాలిబూడిదయ్యాయి. ఉన్నపళంగా కట్టపై ఎందుకిలా చేశారన్నది అంతుబట్టలేదు.యనమలకుదురు కట్టపై ఫైళ్ల దగ్ధం ఘటన మరువకముందే.. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంటలు చెలరేగాయి. రాత్రి పదకొండున్నర గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో కీలక కంప్యూటర్లు, దస్త్రాలన్నీ కాలిపోయాయి. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఆర్డీవో హరి ప్రసాద్‌తో పాటు 37 మంది సిబ్బందిని అదుపులోకి తీసుకుని విచారించారు. కాల్‌డేటాపైనా ఆరాతీశారు. చుక్కల భూములు, 22ఏ ల్యాండ్స్, రిజర్వాయర్లకు సంబంధించిన భూములు, అసైన్మెంట్ ల్యాండ్స్‌కి సంబంధించిన రికార్డులన్నీ

భద్రంగా ఉన్నాయా? లేదా? అన్నది తేల్చే పనిలో పడ్డారు. సెలవు రోజున ఎవరి ప్రమేయంతో.. ఎందుకిలా చేశారన్నది మిస్టరీగా మారింది. ఈ ఎపిసోడ్‌పై డీజీపీ, సీఐడీ చీఫ్‌తో సహా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో పాటు డీఎస్పీలు, సీఐలతో కేసు వివరాలపై ఆరా తీస్తున్నారు.ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు గుంటూరులోని నగరం పాలెం పోలీసుల్ని ఆశ్రయించారు. గత ప్రభుత్వ హయాంలో రాజద్రోహం చట్టం కింద అరెస్టు చేసి వేధించారని ఆరోపించారాయన. మాజీ సీఎం జగన్‌తో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్‌కుమార్, మరికొందరు అధికారులపై ఫిర్యాదు చేశారు. 2021 మే 14న తనపై హత్యాయత్నం చేశారని.. రబ్బర్ బెల్ట్, లాఠీలతో కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రఘురామ నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు.. హత్యాయత్నం, తప్పుడు నివేదికలు, భయభ్రాంతులకు గురిచేయడం లాంటి అంశాలకు సంబంధించి వేర్వేరు సెక్షన్లు పెట్టారు. వీటిలో బెయిల్‌బుల్, నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్లు కూడా ఉన్నాయి. సిఐడి అధికారులపైనే కేసులు నమోదు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం అక్రమాలపై ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశించింది. లోతైన విచారణ తరువాత ఈడీకి కూడా సిఫార్సు చేస్తామని.. అసెంబ్లీ వేదికగా ప్రకటించారు సీఎం చంద్రబాబు. మద్యం అక్రమాలపై అసెంబ్లీలో ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మద్యం ధరలు పెంచి వచ్చిన వేలాది కోట్ల రూపాయాల సొమ్మును వైసీపీ నేతలు దోచుకుతిన్నారని ఆరోపించారు. పేదవాడి బలహీనతను ఆసరాగా చేసుకుని నాణ్యత లేని లోకల్ బ్రాండ్లు తీసుకొచ్చారన్నారు. వాటిని విచ్చలవిడిగా విక్రయించి.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడారని మండిపడ్డారు.మద్యం అక్రమాలపై సీఐడి విచారణలో ఏం తేలనుందన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇదే అసెంబ్లీలోనే టీడీఆర్ బాండ్లపైనా చర్చ జరిగింది. రాష్ట్రంలో 2019 నుంచి 24 వరకూ 3306 టీడీఆర్ బాండ్స్ ఇచ్చారని.. దీనిపై శాఖాపరమైన చర్యలు, ఏసీబీ విచారణకు ఆదేశించామన్నారు మంత్రి నారాయణ. తణుకు పురపాలక సంఘంలో 61 బాండ్లు జారీ చేశారు. టీడీపీ హాయాంలో 6000 గజాలకు మాత్రమే బాండ్లు ఇచ్చారని గుర్తు చేశారు టీడీపీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ. గతంలో సంవత్సర కాలంలోనే లక్ష, 48వేల 400 గజాలు వరకూ బాండ్లు ఇచ్చారన్నారు. జగనన్న కాలనీ పేరుతో 25 కోట్లకు బాండ్లు ఇషఉ్య చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సూత్రధారి ఎవరో తేల్చడంతో పాటు అధికారులపైనా చర్యలు తీసుకోవాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.టీడీఆర్ బాండ్లకు సంబంధించి నాలుగు ప్రాంతాల్లో ఫిర్యాదులు వచ్చాయన్నారు మంత్రి నారాయణ. ప్రస్తుతం ఇచ్చిన బాండ్లు కంప్లీట్‌గా రిలీజ్ చేయొద్దని.. రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామన్నారు. ప్రభుత్వం మారి.. రెండు నెలలు కూడా పూర్తి కాలేదు. అంతలోనే అవినీతిలో కూరుకుపోయిన అంశాలపై దృష్టి సారించింది. అందుకు బాధ్యులెవరో తేల్చే పనిలో పడింది. చంద్రబాబు సర్కార్ దూకుడుగా ముందుకెళ్తుండటంతో అక్రమార్కుల గుండెల్లో గుబులు పట్టుకుంది.

శ్వేత పత్రాలతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టే యత్నం చేస్తున్నారు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

టీ మీడియా,జులై 26,అమరావతి:

ఏపీలో అరాచకపాలన సాగుతోందంటూ.. ఢిల్లీ స్థాయిలో గొంతెత్తిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరోసారి ఏపీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతున్నారు. రాష్ట్రం పురోగతి రివర్స్‌లో నడుస్తోందని ఎద్దేవా చేశారు. గత 52 రోజులుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం కొనసాగుతోందని ఆరోపించారు. ప్రశ్నించే వాళ్లను అణచివేసే ధోరణితో చంద్రబాబు పాలన సాగుతోందని మండిపడ్డారు. విధ్వంస పాలన కొనసాగుతుంటే.. పోలీసులు ప్రేక్షకపాత్ర

వహిస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. చంద్రబాబు అరాచకపాలనపై పోరాటానికి వైఎస్సార్ సిద్ధంగా ఉందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడ్జెట్ కూడా పెట్టలేని అధ్వానమైన స్థితిలో చంద్రబాబు సర్కార్ ఉందని ధ్వజమెత్తారు. ఏడు నెలల ఓటాన్ బడ్జెట్ పెడుతోంది. పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే ధైర్యం బాబు ప్రభుత్వానికి లేదంటే, పాలన ఎంతటి అధ్వాన్నస్థితిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు జగన్. చంద్రబాబు మోసపూరిత హామీలు కేటాయింపులు చూపించలేకనే బడ్జెట్ పెట్టలేకపోతుందని విరుచుకుపడ్డారు. రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందని చంద్రబాబు గ్యాంగ్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థికస్థితి బాగులేకనే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదని వైఎస్ జగన్ విమర్శించారు.శ్వేత పత్రాలతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఈ ఏడాది జూన్ దాకా, చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న అప్పులకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైఎస్ జగన్ వివరించారు. చంద్రబాబు కంటే తమ హయంలోనే తక్కువ అప్పులు చేశామని అంటున్నారు మాజీ సీఎం జగన్. మార్చి వరకు ఏపీకి ఉన్న అప్పులు 4 లక్షల 85 వేల కోట్లు అయితే ఒక రిపోర్ట్‌లో 10 లక్షల కోట్లు అని, మరో రిపోర్ట్‌లో 14 లక్షల కోట్లు అప్పు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్ర

టి మీడియా, జూలై 26, హైదరాబాద్ :
తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే నేరుగా కేటాయించాలనీ, వేలం పాటను ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య చెప్పారు. అదేరోజు ఉదయం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం యాత్రను ప్రారంభిస్తారని అన్నారు. వచ్చేనెల ఐదో తేదీ వరకు ఎనిమిది రోజులపాటు ఈ బస్సుయాత్ర కొనసాగుతుందనీ, కొత్తగూడెంలో ముగింపు సభ ఉంటుందని వివరించారు. ఈ యాత్రను తాను నాయకత్వం వహిస్తాననీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పి ఆశయ్య సభ్యులుగా ఉంటారని చెప్పారు. సింగరేణి పరిరక్షణ యాత్రకు సంబంధించిన పోస్టర్ను శుక్రవారం హైదరాబాద్లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వేలంపాట నిర్వహిస్తున్నదని చెప్పారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్రెడ్డి దాన్ని ప్రారంభించారని అన్నారు. బొగ్గు గనుల తవ్వకాల కోసమే సింగరేణి సంస్థ ఏర్పడిరదని గుర్తు చేశారు. చౌకగా విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గును ఇస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనరులను సమకూరుస్తున్నదని వివరించారు. సింగరేణి సంస్థను నీరుగార్చి, దాన్ని దెబ్బతీసేలా బొగ్గుబ్లాకులను వేలంపాలను నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను కేటాయిస్తే సింగరేణి

నిర్వీర్యమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాకును నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండు బొగ్గుబ్లాకులను ప్రయివేటువారికి అప్పగించారని చెప్పారు. కార్మికులు, ప్రజలను చైతన్యవంతం చేయడానికే సింగరేణి పరిరక్షణ యాత్రను చేపడుతున్నామని వివరించారు.

ప్రయివేటీకరణ దిశగా ప్రభుత్వాల నిర్ణయాలు

తెలంగాణకు చెందిన కిషన్రెడ్డి కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉండడం వల్ల సింగరేణిని కాపాడుకోవడం సులభమని అందరూ భావిస్తారని వీరయ్య అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నారని చెప్పారు. వారంతా ప్రజల ఆశలను అడియాశలు చేశారని విమర్శించారు. మోడీని మోయడానికే ఉన్నారు తప్ప ఓట్లేసిన ప్రజల ప్రయోజనాలను కాపాడ్డం లేదన్నారు. సింగరేణిని ప్రయివేటీకరించబోమంటూ కిషన్రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. కేంద్రం 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం వాటా ఉందన్నారు. కానీ సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించకుండా ప్రయివేటు వారికి అప్పగించేందుకు వేలంపాటను నిర్వహిస్తున్నారని వివరించారు. దాని వల్ల సింగరేణి నస్టాలబాట పడుతుందనీ, ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా అలాగే ఉన్నా సింగరేణి సంస్థ మూతపడుతుందని వివరించారు. ఆ సంస్థ నడవాలంటే ప్రయివేటు సంస్థలకు అప్పగించాలంటూ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. సింగరేణి ప్రయివేటుపరం అవుతుందనీ, కార్మికులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాట చరిత్ర ఉన్న తెలంగాణ ప్రజలు, కార్మికులు కన్నెర్రజేసి సింగరేణిని కాపాడుకోవాలని కోరారు. శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికి కేటాయించాలంటూ సీఎం రేవంత్రెడ్డి కేంద్రాన్ని కోరుతున్నారని చెప్పారు. ఇంకోవైపు వేలంపాటలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటున్నదనీ, సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారని గుర్తు చేశారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదనీ, వేలంపాటలో పాల్గొనడం నేరమని విమర్శించారు. ఈ తప్పును రాష్ట్ర ప్రభుత్వం సరిదిద్దుకోవాలని సూచించారు. వేలంపాటను రద్దు చేయాలనీ, శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికే కేటాయించాలంటూ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు.

గోదావరి నది చూసి... నాణేం వేయలేకపోయా

- భారాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ మీడియా, జులై 26, గోదావరిఖని ప్రతినిధి:
భారాస పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మేడిగడ్డ సందర్శనలో భాగంగా విచ్చేసిన కేటీఆర్ గోదావరి నదిని చూసి చలించారు. తెలంగాణ రాష్ట్రం భారాస ప్రభుత్వంలో ఉన్న క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ గోదావరి నదిలో నాణేం వేస్తే నది ఏరులై పారిందని, ప్రస్తుతం వెలవెలబోతుందన్నారు. గోదావరి నది చూసి నాణేం వేద్దామంటే ఉన్న గోదావరి నదిలో నీటి మట్టం అడుగంటడంతో నాణేం వేయలేకపోయానని, గోదావరి నది నీ చూసి విచారం వ్యక్తపరిచారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ,ఎమ్మెల్యేలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

టీ మీడియా, జులై 26, గోదావరిఖని ప్రతినిధి:
సింగరేణికి 20-23-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాల నుంచి ప్రోత్సాహం కింద 35% వాటా కార్మికులకు ఉద్యోగులకు చెల్లించాలని, సి అండ్ ఎండి బలరాం నాయక్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాదులో సింగరేణి భవన్లో సీ అండ్ ఎండి కి వినతి పత్రం అందజేసిన అనంతరం, వారు మాట్లాడుతూ సింగరేణిలో గత 24 సంవత్సరాలుగా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతల పెంచడం ద్వారా సంస్థ లాభాలను అర్జిస్తుందని వారు తెలిపారు. సింగరేణిలో ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాలు చేసిన సమిష్టి కృషి వల్ల బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో 20-23- -24 సంవత్సరానికి 70 మిలియన్ టన్నుల సాధించగలమని కంపెనీ ద్వారా అధిక లాభాలను కూడా అర్జిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 22 -23 ఆర్థిక సంవత్సరంలో 67.14 మిలియన్ టన్నుల



బొగ్గు ఉత్పత్తిని సాధించిందని మరియు 22 22.46 కోట్ల లాభాలను ఆర్జించాయి అని వారు గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి ప్రభుత్వం కంపెనీ అర్జించిన పన్ను తర్వాత లాభాల్లో 32 శాతం వాటాలు యూనియన్ నాయకులు చేసిన డిమాండ్ మేరకు ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక ప్రోత్సాహంగా అక్టోబర్ 16-20-23న బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించారని వారు పేర్కొన్నారు. 20- 24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 70 మిలియన్ టన్నులకు చేరుకునే అవకాశం ఉందని అత్యధిక లాభాలను కూడా వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో మరింత ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడానికి వారిని ప్రేరేపించేందుకు ఉద్యోగులకు, సిబ్బందికి, ప్రత్యేక ప్రోత్సాహం కింద నికర లాభాలు కనీసం 30% వాటా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రకటించడానికి ఏర్పాటు చేస్తూ వెంటనే చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు అన్ని ఏరియాలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈఎస్ఐ హాస్పిటల్ లు ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని వారు కోరారు. అలాగే సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని అన్ని బ్యాంకులలో వర్తించే విధంగ చర్యలు తీసుకోవాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్ తో పాటు తదితరులు ఉన్నారు.

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించండి

- అపరాధ రుసుం భారిన పడకుండా చూసుకోండి
- విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి



టీ మీడియా, జూలై 26, మహానంది:
విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి, సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. శుక్రవారం గాజులపల్లె సబ్స్టేషన్లో ఆయన మాట్లాడుతూ..మహానంది మండలంలోని విద్యుత్ వినియోగదారులందరూ, సకాలంలో తమ బిల్లులు చెల్లించి,అపరాధ రుసుం భారిన పడకుండా చూసుకోవాలని కోరారు. విద్యుత్ బిల్లులు కొట్టిన వెంటనే 15 రోజుల్లోగా చెల్లిస్తే, ఎటువంటి అపరాధ రుసుము కట్టాల్సిన అవసరం లేదన్నారు. %ఖ్రాఖ్రాణజూ% యాప్ లో లాగిన్ అయ్యి, సర్వీస్ నెంబర్ ఎంటర్ చేసి, గూగుల్ పే, ఫోన్ పే లేదా విద్యుత్ యాప్ ద్వారా బిల్లులను చెల్లించవచ్చన్నారు.గృహాలకు విద్యుత్ వినియోగించే వారు గడువులోపు, విద్యుత్ బిల్లులు చెల్లించి, విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో మౌలాలి స్వామి జియారత్ ఉత్సవాలు

టీ మీడియా, జూలై 26, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని మెట్టలో మౌలాలి స్వామి జియారత్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పీర్ల చావిడిలో భక్తులు మౌలాలి స్వామివారికి పూల సూచికలు, కానుకలు అందించి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించుకున్నారు. గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు స్థానికులే కాక వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మౌలాలి స్వామివారికి పూల సూచికం సమర్పించారు.మౌలాలి స్వామి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాత్రి చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. పీర్ల చావిడిను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. శుక్రవారం పీర్ల ఊరేగింపులో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.బాజాలు, తప్పెట్ల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శామీర్పేట్లో కారు బీభత్సం.. ముగ్గురు స్పాట్డెడ్

టి మీడియా, జూలై 26,షామీర్ పేట్:

తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ జిల్లా షామీర్ పేట్లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ కారు వేగంగా వచ్చి అదుపుతప్పి డివైడర్ అవతల పడిపోయింది. ఈ యాక్సిడెంట్లో ముగ్గురు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా.. వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అతి వేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.మజీద్ పురా చౌరస్తాలో కారు అతివేగంగా దూసుకొచ్చి పల్టీకొట్టింది. పక్కనే రోడ్డుపై ఉన్న ప్రైవేట్ బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో ఇన్నోవా కారులోని ముగ్గురు మరణించగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై నుంచి బస్సు, ఇన్నోవాకారును పక్కకు తొలగించారు. వేగంగా వచ్చిన ఇన్నోవా కారు బస్సును ఢీకొనడంతో కారు నుజ్జునుజ్జు అయింది. ప్రమాదం సమయంలో కారులో ఐదుగురు ఉన్నట్లు తెలుస్తోంది. చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్సీ కవితకు మళ్లీ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

టి మీడియా, జూలై 26,న్యూఢిల్లీ :

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్తో సహా మాజీ డిప్యూటీ సిఎం మనీశ్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వారు దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ వీరి రిమాండ్ను ఈ నెల 31 వరకు పొడిగించింది. మరోవైపు సిబిఐ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కావేరీ బవేజా గురువారం రాత్రి రిమాండ్ను ఆగస్టు 8 వరకు పొడిగించారు. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు.

ఫలించిన బ్రాహ్మణ ఐక్యవేదిక కృషి

- పరిషత్ రు.50కోట్లు, దేవదాయ శాఖకు రు.189కోట్లు కేటాయింపు
- ప్రభుత్వంకు ధన్యవాదాలు

టి మీడియా, జూలై 26, హైదరాబాద్ :
తెలంగాణ ప్రభుత్వం కు ముఖ్యం గ ఆర్థిక మంత్రి మల్లు బట్టీ విక్రమార్క కు,మంత్రి తుమ్మ ల నాగేశ్వర రావు లకు ఖమ్మం బ్రాహ్మణ సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో వినతులు, ఇవ్వడం ,అనంతరం చేసిన కృషి ఫలించింది.గురువారం అసెంబ్లీ లొ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లొ తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ సాగుతుంది అనే సంకేతం ఇస్తూ రు 50కోట్లు కేటాయి చడం హర్ష నీయ పరిణామం అని.ఐక్య వేదిక నాయకులు, అఖిలభారత(బ్రాహ్మణ(సర్వీస్)నెట్ వర్క్ హెల్ప్ లైన్ అధ్యక్షులు శనగపాటి మురళీ కృష్ణ అన్నారు.శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.సియం రేవంత్ రెడ్డి కి,వారి మంత్రి వర్గ సహచరుల కు ధన్యవాదములు అన్నారు.తెలంగాణ దేవాదాయ శాఖ పరిధి లొ అర్చకులు,ఉద్యోగులు కోసం

మరో రు 150కోట్లు ఇవ్వడం కూడా మంచి పరిణామం అన్నారు.పరిషత్ ప్రతీ పాధన మేరకు మరో రు 50కోట్లు కేటాయించడంతో పాటు. మొత్తం నిధులు విడుదల చేయాలని కోరారు. నిధులు విడుదల కోసం సియం రేవంత్ రెడ్డి ని కలవటం జరుగుతుంది అన్నారు. వృత్తి పరమైన సేవలు కులం, మతం, ప్రాంతీయంతో నిమిత్తం లేకుండ అందరికి సేవలు అందించేది బ్రాహ్మణులు మాత్రమే అన్నారు.

కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి

- నగరపాలక కమిషనర్ శ్రీకాంత్

టీ మీడియా, జులై 26, గోదావరిఖని ప్రతినిధి:

ప్రతి ఒక్కరు పెంపుడు కుక్కలకు విధిగా వ్యాక్సిన్ వేయించాలని రామగుండం నగరపాలక కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ పేర్కొన్నారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం యానిమల్ బర్త్ కంట్రోల్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పెంపుడు కుక్కల యజమానులు తప్పనిసరిగా యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయించాలని, ప్రస్తుతం వీధి కుక్కలకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేయించి వాటి సంఖ్యను పెరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పశువుల సంఖ్య, సంచారం అధికంగా ఉన్నట్టు సిబ్బంది గుర్తించారని వారం రోజుల లోపు పశువులకు సంబంధించిన యజమానులు తమ పశువులను తమ వద్దకు తీసుకువెళ్లాలని, జాప్యం చేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సెక్రటరీ రాజు, డిస్ట్రిక్ట్ వెటర్నటీ అండ్ యానిమల్ హస్బెండరీ ఆఫీసర్ రామస్వామి, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సునీల్, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, సునీల్ రాథోడ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మధుకర్, అరవింద్ స్వామి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్ కు సంతాప సభ

టీ మీడియా,జులై 26, గోదావరిఖని ప్రతినిధి:

మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కేంద్ర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అమరుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్ టి పి సి పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సభకు సిపిఐ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న అధ్యక్షతన మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ 5 దశాబ్దాల విప్లవ జీవితంలో ఎన్నో ఆటుపోట్ల మధ్య సిద్ధాంత వైరుధ్యాల మధ్య రాటు తేలిన మనిషే అతడు అని అన్నారు. ఎన్నో నిర్బంధాలను, బెదిరింపులను, ఎన్కౌంటర్లను, జైలను ధిక్కరించి ఉద్యమ జెండాను తమ భుజాన మోసిన విప్లవోద్యమ నాయకుడు రాయల చంద్రశేఖర్ ఉద్యమ బాట నర్లేరు మీద నడకల సాగలేదు. అనేక సాధకబాధకాల మధ్య సాగింది అన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతిఘటన పోరాటాలు నిర్వహించాడు రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పదని తెలిపారు. ఆచారనీయమైనది, అనుసరణీయమైనది పార్టీకి కట్టుబడి నిబద్ధతగా పనిచేయడం అమోఘమైనది రాజకీయంగా సిద్ధాంత పరంగా సరైన ప్రజాపంద కోసం నిలబడతీరు ఆచరణీయమైనదని తట్టుకొని ధైర్యంగా నిలబడిన రాయల చంద్రశేఖర్ ఆశయాలను ప్రతీ కార్యకర్త కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, వైకుంఠం, శంకర్, రమేష్, లక్ష్మి, చంద్రయ్య, రాములు, రాధా, రాయమల్లు, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ వీరులకు వందనం

టీ మీడియా, జూలై 26, మహానంది

కార్గిల్ వీరులకు వందనం అని ప్రధానోపాధ్యా యులు ఎర్రగుంట్ల హరిబాబు పేర్కొన్నారు.తిమ్మాపురంలోని మహానందీశ్వరపబ్లిక్ స్కూల్లో శుక్రవారం 25వ కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని సంస్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ దేశం మనపై యుద్ధం చేసినప్పుడు మన సైనికులు విరోచిత పోరాటాలు చేసి విజయాన్ని సంపాదించి ప్రపంచంలో భారతీయులు తలెత్తుకునేలా చేసిన సైనికుల త్యాగాలు మరువలేనిమన్నారు. వీర సైనికుల నివాళులర్పించి వారి త్యాగాలను కొనియాడారు. నేటి యువతతో పాటు విద్యార్థులు చిన్ననాటి నుంచే, దేశభక్తిని పెంపొందించుకొని, దేశ ఖ్యాతిని ప్రపంచంలో నలుదిశలా చాటెందుకు కృషి చేయాలని సూచించారు.

కాళేశ్వరంలో కేటీఆర్ పూజలు..

టి మీడియా, జూలై 26,మహాదేవపూర్ :

దక్షిణ అరణ్య శైవ క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వర వారి దేవస్థానంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందంతో కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు.ముందుగా ఆలయ మర్యాదలతో అర్చకులు వారికీ స్వాగతం పలికారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారికి అభిషేకాలు, శ్రీ శుభనంద (పార్వతి) అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించి, తీర్థప్రసాదాలు ఆశీర్వాదం అందజేశారు.

దిల్సుఖ్నగర్ బాంబు పేలుళ్ల కేసు.. దోషి మృతి

టి మీడియా, జూలై 26,హైదరాబాద్:

అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైదరాబాద్లోని దిల్సుఖ్నగర్ బాంబు పేలుళ్ల కేసులో దోషి మృతిచెందాడు. ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాది సయ్యద్ మక్బూల్ (52) కన్నుమూశాడు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఖైదీగా ఉన్న అతడు అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడుమహారాష్ట్రలోని నాందేడ్కు చెందిన మక్బూల్కు దేశవ్యాప్తంగా జరిగిన పలు బాంబు పేలుడు ఘటనలతో సంబంధం ఉన్నట్టు ఎన్ఐఏ గుర్తించింది. అతడిపై హత్య, హత్యాయత్నం కేసులు కూడా నమోదయ్యాయి. ఇక 2013 నాటి దిల్సుఖ్నగర్ పేలుళ్ల కేసులో ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు మక్బూల్కు జీవిత ఖైదు విధించింది. ఆరు నెలల క్రితం అతడిపై హైదరాబాద్లో మరో కేసు కూడా నమోదైంది. దీంతో, పోలీసులు ట్రాన్సిట్ వారెంట్పై మక్బూల్ను ఢిల్లీ నుంచి హైదరాబాద్కు తీసుకొచ్చారు.దిల్సుఖ్నగర్లో 2013 ఫిబ్రవరి 21 సాయంత్రం సుమారు ఏడు గంటల సమయంలో ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీలు పేలాయి. ఈ ఘటనలో 18 మంది మృతిచెందారు. దిల్సుఖ్నగర్లోని 107 బస్స్టాప్ వద్ద ఐఈడీ పేలిన ఆరు సెకెన్లకు ఏ1 మిర్చీ సెంటర్ వద్ద మరో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 126 మంది గాయపడగా, వీరిలో 78 మంది తీవ్ర గాయాలపాలయ్యారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా ముక్కిడి శ్రీనివాసులు

టి మీడియా, జూలై 26,పెద్దమందడి:

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నికల బరిలో ముక్కిడి శ్రీనివాసులు ను ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం నియమించినట్లు ముక్కిడి శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు ఉన్న యువతీ యువకులు ఓటు వేసి గెలిపించగలరని వారు కోరారు.

ప్రాణహిత ప్రవాహంతో నిండు గర్భిణీ నరకం

టి మీడియా, జూలై 26,మంచిర్యాల బ్యూరో :

జిల్లాలో ఓవైపు వర్షం, మరోవైపు ప్రాణహిత ప్రవాహంతో ఇబ్బంది పడుతున్న గర్భిణీని క్షేమంగా ఆస్పత్రికి తరలించారు వైద్యసిబ్బంది, పోలీసులు. వేమనపల్లి మండలంలోని సుంపుటం వంతెన దగ్గర ప్రాణహిత ఉరకలు పెడుతోంది. జాజులపేట గ్రామానికి దన్నూరి భారతి తొమ్మిది నెలల గర్భిణి. మరో వారం రోజుల్లో డెలీవరి అవుతుందని వైద్యాధికారులు చెప్పడంతో ఆమెను చెన్నూరు ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో.. సంపుటం దగ్గర వంతెన పై నుంచి ప్రాణహిత ప్రవహిస్తుండటంతో.. గర్భిణీకి క్షేమంగా హాస్పిటల్కు తరలించారు వైద్య సిబ్బంది. 108 వాహనం ఆస్పత్రికి వెళ్లేలా పోలీసులు కూడా వారికి సహాయం అందించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

టీ మీడియా, జూలై 26, మహానంది:

జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నం చేసి చికిత్స పొందుతూ వృద్ధుడు బాలరాజు(58) మృతి చెందినట్లు మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ శుక్రవారం తెలిపారు. మహానంది గ్రామానికి చెందిన బాలరాజు, ఈనెల 24వ తేదీన ఇంటి ముందు చల్లే రసాయన పసుపు రంగు పెండ నీళ్లు తాగి, ఆత్మహత్యాయత్నం చేశాడని అన్నారు. కళ్ళు సరిగా కనిపించకపోవడం, కొన్నేళ్ల క్రితం భార్య మరణించి ఉండడం, ఒంటరి జీవితాన్ని గడపలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు చెప్పారు.కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, గురువారం అర్ధరాత్రి తర్వాత కోలుకోలేక మృతి చెందారని తెలిపారు. మృతుని కుమారుడు ప్రశాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణానికి వేగవంతం...అమెరికా నుంచి మెషీన్లు

- విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన
- ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ
- మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి

టి మీడియా, జూలై 26,నల్గొండ ప్రతినిధి:

నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణం కోసం త్వరలో అమెరికా నుంచి యంత్రాలను తెప్పించనున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. శుక్రవారం నల్లగొండ మండలంలోని దొనకల్ గ్రామంలో రూ 3 కోట్లతో నిర్మించనున్న 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నల్లగొండ పట్టణంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఆయన ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తమది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వాలు మునుపెన్నడు వ్యవసాయ రంగానికి కేటాయించని విధంగా బడ్జెట్లో 72,659 కోట్లను కేటాయించామన్నారు. రూ 31 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో 20 ఎకరాలలో సమీకృత వసతి గృహ నిర్మాణాలను చేపడతామని చెప్పారు. ఎస్ఎల్బీసీ సొరంగం, బ్రాహ్మణ వెల్లంల, శివన్న గూడెం, పాలమూరు రంగారెడ్డి , సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఈ బడ్జెట్లో అధిక నిధులను కేటాయించిందని మంత్రి వెంకటరెడ్డి తెలిపారు.కాగా, తెలంగాణ బడ్జెట్‌పై గగ్గోలు పెడుతున్న కేసీఆర్ కేంద్ర బడ్జెట్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి రెడ్డి డిమాండ్ చేశారు. . తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయం చేస్తే కేంద్రంపై ఇప్పటికి కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. బడ్జెట్‌లో కేటాయింపుల విషయంలో జరిగిన అన్యాయాన్ని అదే రోజు సాయంత్రం ప్రెస్ మీట్ పెట్టి రేవంత్ రెడ్డి ఖండించారని గుర్తు చేశారు. బీజేపీ వైపు బీఆర్ఎస్ అడుగులు పడుతున్నాయని అందుకే తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ పెట్టినా నోరు మెదపడం లేదని ఆరోపించారు.ఏపీ, బీహార్‌లలో ఎన్డీయేకు మద్దతు ఇచ్చినందుకే భారీగా నిధులు కేటాయించారన్నారు. వారు మద్దతు ఉపసంహరించుకుంటే ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని అప్పుడు రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు. ఆ భయంతోనే బీజేపీ ఆ రెండు రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు జరిపిందన్నారు. తాము నీతి అయోగ్ మీటింగ్‌కు అసెంబ్లీలోనే తేల్చి చెప్పామని.. కేసీఆర్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ఫైర్ అయ్యారు. వ్యవసాయ రంగానికే రూ.73 వేల కోట్లు బడ్జెట్‌లో తాము ఉంచామని అయినా బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. కేవలం 6 నెలల కోసమే తమ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తాన్ని బడ్జెట్‌లో పెట్టిందని, చెప్పిన పథకాలతో పాటు కొత్త వాటిని కూడా తమ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

కేంద్రానికి, గవర్నర్లకు నోటీసులిచ్చిన సుప్రీంకోర్టు

టి మీడియా, జూలై 26,న్యూఢిల్లీ :

పెండింగ్ బిల్లుల అంశంపై కేంద్రం, పశ్చిమ బెంగాల్, కేరళ గవర్నర్ల కార్యాలయాలకు సుప్రీంకోర్టు శుక్రవారం నోటీసులిచ్చింది. హోం మంత్రిత్వ శాఖ, కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, బెంగాల్ గవర్నర్ సి.వి. ఆనంద్‌బోస్‌లకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం నోటీసులిచ్చింది. మూడు వారాల్లోగా నోటీసులపై స్పందించాలని ఆదేశించింది. రాష్ట్రాలకు కూడా జాయింట్ నోటీస్ సమర్పించాలని సూచించిందిబిల్లులు గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లుల విషయంలో రాష్ట్రపతికి చేసిన సూచనను నేను సవాలు చేస్తున్నాను. గవర్నర్లలో గందరగోళంతో బిల్లులు పెండింగ్‌లోనే ఉంటున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని కేరళ ప్రభుత్వ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది కె.కె. వేణుగోపాల్ పేర్కొన్నారు.ప్రజల సంక్షేమానికి అవసరమైన సామాజిక అంశాలపై బిల్లులను రూపొందించామని బెంగాల్ తరపున హాజరైన న్యాయవాది అభిషేక్ సింఘ్వీ తెలిపారు. ప్రతిసారీ కోర్టు ఆదేశాలతో కొన్ని బిల్లులు క్లియర్ అవుతున్నాయని పేర్కొన్నారు. తమిళనాడుకి చెందిన బిల్లుల విషయంలోనూ ఇదే కొనసాగుతోందని అన్నారు.

ధరణి సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం

- ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా,జులై 26,హైదరాబాద్ బ్యూరో :

ధరణి సమస్యలపై శాశ్వత పరిష్కారం కోసం అవసరమైతే సమగ్రమైన చట్టం రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. ధరణిలో సవరణలు చేస్తున్న సందర్భంగా కొత్తగా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలపై ముఖ్యమంత్రి సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. సవరణలు చేసే క్రమంలో ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని, అవసరమైతే ఈ విషయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని, దీనిపై అసెంబ్లీలోనూ చర్చించి అందరి సూచనలు, అభిప్రాయాలకు అనుగుణంగా సమగ్రమైన చట్టం రూపొందించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీ కే.కేశవరావు, మాజీ మంత్రి శ్రీ కుందూరు జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ రేమండ్ పీటర్, శ్రీ ఎం.సునీల్ కుమార్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో పర్యవేక్షణ శూన్యం

- ఏపూగా పెరిగిన పిచ్చి మొక్కలు..
- అపరిశుభ్రంగా ఆలయ పరిసరాలు..

టీ మీడియా, జూలై 26, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు.క్షేత్రం సమీపంలోని పరిసరాల్లో ఏపూగా పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి అమ్మవార్ల, దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. దేవాదాయ శాఖకు కోట్ల రూపాయల ఆదాయం ఈ దేవాలయం నుండి సమకూరుతుంది. కోట్లలో ఆదాయం సమకూరుతున్నప్పటికీ, అభివృద్ధి మాత్రం ఆమద దూరంలో అన్నట్లు తయారైన పరిస్థితి.ఈ ప్రాంతంలో భక్తులు నడక సాగించేటప్పుడు, విషపురుగుల ప్రమాదం బారిన పడే అవకాశాలు ఉన్నాయని భక్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, క్షేత్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

చెంచుల ఉన్నతికి ఆర్థిక తోడ్పాటు

టీ మీడియా, జూలై 26, మహానంది:

చెంచుల ఉన్నతికి ఆర్థికంగా తోడ్పాటును ఐటీడీఏ శాఖ ద్వారా అందించనున్నామని ఏటీఎం జోహార్ భాష, సీసీ వీరన్నలు పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బర్రె గుడ్ల బ్రిడ్జి సమీపంలోని చెంచులక్ష్మి చెంచుగూడెంలో చెంచులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇప్పిస్తామన్నారు. ఏడు మంది మరణించగా వారికి మరణ ధృవీకరణ పత్రాలను అధికారులతో ఇప్పిస్తామన్నారు. లైవ్ స్టాక్ స్కీం ద్వారా చెంచులకు 11 మేకలు, ఒక పొట్టెలు ఉంటే ఒక యూనిట్ గా భావించి ఆర్థిక సాయం అందజేయనున్నామన్నారు. ఈ గూడెంలో ఐదు మందిని గుర్తించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో గూడెం నాయకుడు శ్రీనివాసులు, విఆర్వోలు జయరాముడు, శివప్రసాద్, వ్యవసాయ, ఉద్యాన శాఖ వసుంధర,వి హెచ్ ఏ రాజేశ్వరి, పంచాయతీరాజ్ శాఖ డి ఏ తిరుపతి, మహిళలు పాల్గొన్నారు.

ఆర్యన్ రోషన్ ఐఐటీలో చేరుతాడిక

- సెమిస్టర్ ఫీజుతోపాటు ల్యాప్ టాప్ అందించిన కలెక్టర్
- పేదింటి పిల్లల చదువులకు ప్రజాప్రభుత్వం చేయూత

టీ మీడియా,జులై 26,హైదరాబాద్ బ్యూరో :

చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, కూలీ పనులు చేసే తల్లి అండతో, సోషల్ వేల్ఫేర్ విద్యా సంస్థల్లో చేరి, చదువుల్లో రాణించి దేశంలోనే ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు సాధించిన సిద్దిపేట జిల్లా బిడ్డ ఆర్యన్ రోషన్ కు ప్రజాప్రభుత్వం అండగా నిలిచింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామానికి చెందిన బి.ఆర్యన్ రోషన్ కోహెడలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో చదివాడు. పదవ తరగతిలో 10/10 జీపీ, ఇంటర్ లో 93.69 మార్కులు తెచ్చుకొని, జేఈఈ ర్యాంకు ద్వారా తిరుపతి ఐఐటీలో సీటు సాధించాడు. పేదరికం కారణంగా ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న ఆర్యన్ రోషన్ గురించి వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా యంత్రాంగం స్పందించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి శుక్రవారం నాడు ఆ విద్యార్థిని కలెక్టరేట్ కార్యాలయానికి పిలిపించారు. ఐఐటీ తిరుపతిలో కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లో సీటు పొందిన ఆర్యన్ రోషన్ కు సెమిస్టర్ ఫీజు నిమిత్తం రూ.36,750 చెక్కును అందజేశారు. అలాగే చదవు అవసరాల నిమిత్తం రూ. 40,500 విలువైన ల్యాప్ టాప్ ను కూడా కొనిచ్చారు. భవిష్యత్తులోనూ ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని, ఐఐటీలోనూ రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థి ఆర్యన్ రోషన్ కు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ గారు, ఇతర అధికారులు కూడా ఉన్నారు.

ఫోన్‌లోనే సంప్రదింపులు..ఆన్‌లైన్‌లో నియామకాలు

కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్ళు

టి మీడియా, జూలై 26, పలమనేరు:

చిత్తూరు జిల్లా పలమనేరులో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. ఆన్‌లైన్ మనీ యాప్ పేరుతో రూ. కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్ళు ధాయ్ యాప్ పేర కొత్త మోసానికి తెర తీశారు. రూ 12 వేలు డిపాజిట్ చేస్తే రోజుకు రూ. 1000 చొప్పున 25 రోజుల పాటు రూ 25 వేలు తిరిగి ఖాతాలకు జమ చేస్తామంటూ జనానికి ఆశ చూపారు. తీర డబ్బులు చెల్లించే సమయానికి చేతులెత్తేశారు.పలమనేరు మున్సిపాలిటీలోని మెప్మాలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న రాజేష్‌ను మేనేజర్‌గా నియమించి మోసాలుకు పాల్పడ్డారు మాయగాళ్ళు. మెప్మా రిసోర్స్ పర్సన్ ఉద్యోగులను ఏజెంట్లుగా నియమించుకున్న రాజేష్ పెద్ద మొత్తంలో బిజినెస్ కొనసాగించారు. ఆన్ లైన్ యాప్ యాజమాన్యం ఎవరో తెలియకుండానే కేవలం ఫోన్ లోనే వ్యవహారం నడిపించిన రాజేష్ తాను కూడా మోసపోయాడు.నియామకాలన్నీ ఆన్‌లైన్‌లోనే, ఫోన్‌లోనే సంప్రదింపులు జరిపారు. ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి వేలాది మందిని సభ్యులుగా నమోదు చేయించారు. పొదుపు సంఘాల మహిళలే ప్రధాన టార్గెట్ గా సభ్యత్వ నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో డిపాజిట్ చేసిన సభ్యునికి సకాలంలోనే వారి అకౌంట్స్ లో నగదు జమ చేసి నమ్మకం కలిగించిన కేటుగాళ్ళు ఎట్టకేలకు భారీ మోసానికి పాల్పడ్డారు.ప్రజల్లో విస్తృత ప్రచారం కోసం ఖరీదైన హోటళ్లలో మీటింగ్స్ పెట్టి యాప్ మేనేజర్ రాజేష్ ద్వారా నగదు పంపిణీ చేసిన యాప్ నిర్వాహకులు పక్కా ఫ్రాడ్ కు పాల్పడ్డారు. రాజేష్ స్థానికుడు కావడంతో నమ్మి మోసపోయారు. ఆన్‌లైన్ యాప్ ఏజెంట్లు పొదుపు సంఘాల రిసోర్స్ పర్సన్లు కావడంతో మహిళలు నమ్మి సభ్యులుగా చేరారు. సభ్యులు చెల్లించే సొమ్ము కన్నా అధికంగా డబ్బులు వస్తున్నాయని పెద్ద ఎత్తున ఆకర్షితులైన జనం నిండా మోసపోయారు. యాప్ మేనేజర్ గా చలామణి అయిన రాజేష్ పరారీలో ఉండగా, ప్రవాహంలా అకౌంట్లోకి నగదు కోట్లల్లో జమ కావడంతో యాప్ లావాదేవీలు నిలిచిపోయాయి.గత శనివారం ఒక్కరోజే బంపర్ ఆఫర్ అంటూ కొత్త స్కీం ను యాప్ యాజమాన్యం ప్రచారంలోకి తెచ్చింది. డబ్బు ఎంత కడితే అంతకు రెండింతలు 15 రోజుల్లోనే చెల్లిస్తానంటూ యాప్ యాజమాన్యం జనాన్ని మోసం చేసేందుకు కొత్త ఎత్తుగడ వేసింది. దీంతో యాప్ యాజమాన్యం ట్రాప్ లో పడ్డ జనం రూ. కోట్ల లో డిపాజిట్లు చేశారు. ఆదివారం నుంచి యాప్ సేవలు నిలిచిపోవడంతో ఒక్కొక్కరు చెవులు కొరుక్కొని మోస పోయినట్లు గుర్తించారు. ధాయ్ యాప్ ఆర్థిక మోసానికి గురైన బాధితుల్లో రిటైర్డ్ ఉద్యోగులు, పోలీసు కుటుంబాలు, రాజకీయ నాయకులు కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అత్యాశతో కోట్లల్లో డబ్బు పోగొట్టుకొన్న బాధితులు పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహార వెలుగు చూసింది. వందలాది మంది బాధితులు సుమారు రూ 10 కోట్లకుపైగా ప్రజల సొమ్ము దోచుకున్నట్టు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. పరారీలో ఉన్న రాజేష్ కోసం గాలిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయండి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టీ మీడియా,జులై 26, హైదరాబాద్, :

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి ఉన్న ఆటంకాలు ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) నూతన ఓటర్ల జాబితా రావాల్సి ఉందని అధికారులు తెలిపారు. అందుకు ఎంత సమయం పడుతుందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలకు ఈసీఐ జాబితా పంపిందని, మనతో పాటు మరో ఆరు రాష్ట్రాలకు మరో వారంలో జాబితాలు పంపిస్తుందని అధికారులు సమాధానమిచ్చారు.జాబితా రాగానే వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వారంలోపే ఆయా స్థానిక సంస్థలకు తగినట్లు ఓటర్ల జాబితాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీసీ కమిషన్ సైతం నిర్దిష్ట గడువులోగా తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి జానా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, వేముల శ్రీనివాసులు, సంగీత సత్యానారాయణ, అజిత్ రెడ్డి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను

టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం)కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి సంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.

తమ వివరాలు :

పేరు :.....

ప్రస్తుత నివాసం :.....చదువు :.....

సెల్ నెంబర్ :.....